జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం 26 మే 2026 ◆ పేజీలు : 8

## ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్ర్యం అవసరం

- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



నారాయణపేట ప్రతినిధి మే 25 (ప్రజా జ్యోతి) ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్ర్యం అవసరం అని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. ఆడ పిల్లలు మంచిగా చదువుకుని తమ కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని సమాజంలో పేరు తెచ్చుకోవాలని సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గత 15 రోజులుగా కొనసాగిన సమ్మర్ స్పార్క్ ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ట్రైబల్ పెయింటింగ్ / క్రాఫ్ట్, పిక్చర్ టాక్, యంగ్ ఒరేటెడ్ సోకేజ్, కమ్యూనికేషన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాస్ లలో జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు

మిగతా 2 లో...



# మహిళా అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- సెక్రటేరియట్ నుంచి వర్చువల్ గా 8000 వేల స్వయం సహాయక మహిళా సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- వర్చువల్ గా పాల్గొన్న స్వయం సహాయక సంఘాల మహిళలు, జిల్లా కలెక్టర్లు,ఉన్నతాధికారులు.

నారాయణపేట ప్రతినిధి మే 25 (ప్రజా జ్యోతి) బటన్ నొక్కి వర్చువల్ గా 8000 ఇందిరా గాంధీ స్త్రీ శక్తి భవనాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు. సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి స్పీచ్ పాయింట్స్.. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలను నిర్వహించుకుంటున్నాం.. మహిళలను ఆర్థికంగా నిలబెట్టే అద్భుతమైన కార్యక్రమం ఇది.. 8000 భవనాలకు ఒకే సారి శంకుస్థాపన చేస్తున్నాం..దేశంలోనే ఇది ఒక సంచలన నిర్ణయం తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది .. మహిళల అభివృద్ధి సాధించిన ప్పుడు రాష్ట్రం ఆర్థికంగా నిలబడుతుంది.. ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తోంది.. 2023 డిసెంబర్ 7 న ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు రోజుల్లోనే ఆర్టీసీలో మహిళలకు ఉచి త ప్రయాణం కల్పించాం. ఇప్పటి వరకు ఉచిత ప్రయాణం కోసం 10 వేల కోట్ల రూపాయలను ఆర్టీసీకి చెల్లించాం.. మహిళలకు ఉచిత ప్రయాణం వద్దని కొందరు రెచ్చగొట్టారు.. మహిళా అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధి అని భావించి

మిగతా 2 లో...

## వేముల పి.పి.సి సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్‌నగర్, మే 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం మూసాపేట్ మండలంలోని వేముల గ్రామం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని (పి.పి.సి) జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, హైదరాబాద్ నుంచి వచ్చిన పౌర సరఫరాల డైరెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల కొనుగోలు చేసిన ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పి.పి.సి సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో నింపి ఉన్న గన్నీ సంచులను మిల్లులకు ఎందుకు తరలించలేదని అధికారులను ప్రశ్నించగా, సరిపడా రవాణా వాహనాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఆలస్యం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్‌లకు అదనపు లారీలను

మిగతా 2 లో...

## వృద్ధ తల్లిదండ్రులను వేధిస్తే కఠిన చర్యలు

- ఆస్తి కోసం కన్న తండ్రిని వేధించిన ఇద్దరు కుమారులపై కేసు నమోదు: ఎస్పీ సునీత రెడ్డి



2 లో...




## పేరు ఒకటి... పర్మిషన్ మరొకటి!

- మర్లులో 'గీతం బ్రైట్' మాయాజాలం...
- జిల్లా కలెక్టర్, విద్యాశాఖ చూస్తూ ఊరుకుంటుందా..?

మహబూబ్‌నగర్, మే 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) "దొంగకు దొంగనే సాక్ష్యం" అన్న చందంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కొంతమంది విద్యా వ్యాపారులు అధికారుల అండదండలతో విద్యను వ్యాపారంగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అనుమతులు ఒక పేరుకు తీసుకుని, బోర్డులు మరో పేరుతో పెట్టి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడుతున్న వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. జిల్లా కేంద్రంలోని మర్లు ప్రాంతంలో కొనసాగుతున్న బ్రైట్ గ్రామర్ స్కూల్ యాజమాన్యం ఇప్పుడు "గీతం బ్రైట్ స్కూల్" పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై మండల విద్యాశాఖ

మిగతా 2 లో...

## ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్ర్యం అవసరం





(మొదటి పేజీ తరువాయి...)

ప్రదర్శించిన ప్రదర్శనలను కలెక్టర్ చూసి విద్యార్థినులను అభినందించారు. వారిలోని ప్రతిభ పాటవాలను పరీక్షించారు. రాష్ట్రస్థాయిలో కస్తూర్బా విద్యార్థులు ఇంటర్మీడియట్లో మంచి ప్రతిభ చాటారని ఆమె తెలిపారు. జిల్లాలోని కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి ఫలితాలలోను వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు. వాస్తవానికి వేసవి సెలవులు విద్యార్థులకు ఎంతో ముఖ్యమని, కానీ ఆ సెలవులను ఇలాంటి క్యాంప్ లలో సద్వినియోగం చేసుకుంటే జీవితంలో ఎంతో గొప్ప స్థాయికి ఎదగవచ్చని కలెక్టర్ తెలిపారు. మంచి కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థిను లు భవిష్యత్తులో మెరుగైన శిక్షణ పొందితే ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించవచ్చనీ ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈవో గోవింద రాజులు, డీసీ డిఓ సంగీత, ఎంఈవో బాలాజీ, సెక్టోరియల్ అధికారి నాగార్జున రెడ్డి, ఆ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వేముల పి.పి.సి సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

(మొదటి పేజీ తరువాయి...)

వెంటనే ఏర్పాటు చేసి ధాన్యం సంచులను తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మిల్లుల వద్ద ధాన్యం సంచుల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ట్రక్ షీట్ వివరాలను ఓపీఎంఎస్ యాప్‌లో ఆలస్యం చేయకుండా అప్‌లోడ్ చేయాలని సూచించారు. రైతులకు చెల్లింపులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూసాపేట్ మండలంలో ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారనే విషయాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నాలుగు కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 420 మంది రైతుల నుంచి 2,617.2 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. మరో మూడు నుంచి నాలుగు రోజుల్లో సుమారు 3,000 ధాన్యం బస్తాలు కొనుగోలు చేసే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి, జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, మూసాపేట్ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి...)

ఉచిత బస్సు ప్రయాణం ఇస్తున్నాం.. మహిళలపైన కుట్రను తిప్పి కొట్టి ఉచిత ప్రయాణం కొనసాగించాం.. బస్సులకు మహిళలను యజమానులను చేయాలని 1000 బస్సు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దె కు ఇచ్చేలా చేశాం.. జూన్ 5 న పరేడ్ గ్రౌండ్ లో 553 బస్సులను ప్రారంభించబోతున్నాం.. సోలార్ ఎనర్జీ అంటే అదానీ, అంబానీ గుర్తుకు వస్తారు.. రాష్ట్ర ప్రభుత్వం 1000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను మహిళా సంఘాలతో ఏర్పాటు చేయిస్తున్నాం.. రిలయన్స్ వాళ్లు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాన్ని మహిళా స్వయం సహాయ సంఘాలతో చేయిస్తున్నాం.. మారుమూల గ్రామాల్లోని మహిళలు ఆర్థికంగా నిలబడాలన్నదే ప్రయత్నం.. 5 లక్షల వరకు బ్యాంక్ లింకేజీ లోన్లను 10 లక్షలకు పెంచుతున్నాం.. ఇప్పటి వరకు 60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ లోన్లు అందించాం. సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే 1390 కోట్ల రూపాయలను చెల్లించింది. మహిళలు తీసుకున్న ప్రతి రూపాయి ని నిక్కచ్చిగా చెల్లించి ముందుకు వెళ్తున్నారు.. లోన్లు తీసుకున్న వ్యాపారులు అప్పులు ఎగ్గొట్టి పారిపోతున్నారు.. మహిళా సంఘాలు రైస్ మిల్లులు ఏర్పాటు చేసుకోవాలి.. మండలాల్లో గోడౌన్లు, లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవాలి.. 100 ఎకరాల వరకు భూములను ఇవ్వడానికి ప్రయత్నం సిద్ధంగా ఉంది.. రైస్ మిల్లులు, గోడౌన్ల కోసం ప్రభుత్వ భూములను కేటాయిస్తాం.. ఆడబిడ్డలు ప్రతి గింజకు జవాబుదారిగా ఉంటారు.. ఇక ముందు మిల్లుల గోడౌన్లలో ధాన్యం స్టాక్స్ పెట్టం.. స్వయం సహాయ మహిళా సంఘాలు వద్దు కొనుగోలు చేసి బియ్యం ప్రభుత్వానికి. ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. రైస్ మిల్లులు, గోడౌన్ల ఏర్పాటు కోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ ఏర్పాటు చేసి కావాల్సిన రుణాలను మంజూరు చేస్తాం.. మహిళా సంఘాలతో మహిళా శక్తి సూపర్ బజార్లు కార్పొరేట్ తరహాలో ఏర్పాటు చేయాలి.. మహిళా శక్తి సూపర్ బజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వాటాదారుగా ఉంటుంది.. నాణ్యమైన వస్తువుల కోసం మహిళా శక్తి సూపర్ బజార్ లో దొరికేలా ఏర్పాటు చేసుకోవాలి.. పట్టణ ప్రాంతాల్లో సూపర్ బజార్ల కోసం ప్రభుత్వ భూములను చాలా తక్కువ ధర కు లీజు కు ఇస్తాం. దేశంలోనే బెస్ట్ సూపర్ బజార్లుగా తయారు కావాలి.. డీమార్ట్, బిగ్ బజార్ ల కంటే బెస్ట్ గా మహిళా శక్తి సూపర్ బజార్లు ఉండాలి.. రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డకు సారె లా చీరలు అందజేసింది.. గతంలో ఇచ్చిన చీరలు పంట పొలాల్లో పిట్టలను కొట్టడానికి ఉపయోగించారు.. ఇందిరమ్మ చీరలతో పాలపిట్టల్లా ఆడబిడ్డలు కనిపిస్తున్నారు.. పట్టణ ప్రాంతాల్లో కూడా ఇందిరమ్మ చీరలను పంపిణి చేస్తారు.. చిలుక పచ్చ రంగులో ఇందిరమ్మ చీరలు ఇవ్వబోతున్నాం.. అన్నదమ్ములు కొందరు ఇంట్లో నుంచి చెల్లెలను వెళ్లగొడుతున్నారు.. ఈ మధ్య రాజకీయాల్లో కొందరు చెల్లెలను బయటకు వెళ్లగొడితే బయటకు వెళ్లి ఎలా శాపనార్థాలు పెడుతుందో చూస్తున్నాం.. కోటీశ్వరులను



చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది.. ఈ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చే శక్తి మహిళలకు ఉంది.. 2034 నాటికి కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం.. మహిళా సంఘాలకు ఇచ్చే ఇందిరమ్మ చీరల డిజైన్‌లను విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి వీడియో కాన్ఫరెన్స్లో నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి ముఖ్యమంత్రితో మాట్లాడారు. ఈ సందర్భంగా అరుంధతి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో పెట్రోల్ బంక్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లాభాలలో నడుస్తున్నదని ముఖ్యమంత్రికి వివరించారు. 15 నెలలలో 61 లక్షలు పెట్రోల్ విక్రయించామని అందులో 34 లక్షలు ఖర్చులు పోగా మిగతా డబ్బులను సమాఖ్య గ్రూప్ సభ్యులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు కూడా నడిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వారి ఆకాంక్షలకు అనుగుణంగా మహిళలు కష్టపడి లక్షాధికారులు కోటీశ్వరులు కావడానికి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. మహిళలకు ఏ అవకాశం వచ్చినా దానిని విడవకుండా మహిళాభివృద్ధి కొరకు జిల్లా మహిళా సమాఖ్య పాటు పడుతుందని ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్య సభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణు గోపాల్, ఎంఎల్ ఏ లు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయ లక్ష్మి , వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లు ,సిఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిశోర్, ఎండోమెంట్స్ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, మహిళా, శిశు అభివృద్ధి & సామాజిక సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్య, మహిళా & శిశు అభివృద్ధి శాఖ డైరెక్టర్ శృతి ఓజా, నారాయణపేట కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక డిఆర్డిఓ అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ తల్లిదండ్రులను వేధిస్తే కఠిన చర్యలు

- **ఆస్తి కోసం కన్నతండ్రిని వేధించిన ఇద్దరు కుమారులపై కేసు నమోదు: ఎస్పీ సునీత రెడ్డి**

**వనపర్తి, మే 25 (ప్రజాజ్యోతి):** వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం, వేధించడం వంటి ఘటనలను ఏమాత్రం సహించబోమని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, ఐపీఎస్., హెచ్చరించారు. ఆస్తి కోసం కన్నతండ్రిని వేధించిన ఇద్దరు కుమారులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని మెట్టుపల్లికి చెందిన వృద్ధుడు రంగం హనుమన్న తన గోడును ఎస్పీకి వినిపించారు. తనకు ముగ్గురు కుమారులు ఉండగా, వారిలో ఒకరు మరణించారని, మిగిలిన ఇద్దరు కుమారులు చిన్న కృష్ణయ్య, రాములు తన పేరుమీద ఉన్న భూమిని తమ పేర్లపై రిజిస్టర్ చేయించుకొని ప్రస్తుతం ఇంటికి రానీయకుండా, అన్నం పెట్టకుండా వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. వృద్ధుడి బాధను విన్న ఎస్పీ వెంటనే స్పందించి హనుమన్నకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు కుమారులపై కేసు నమోదు చేయించి చర్యలకు ఆదేశించారు. అలాగే మానవతా దృక్పథంతో వృద్ధుడిని వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రులు జీవితాంతం పిల్లల కోసం కష్టపడతారని, అలాంటి వారిని ఆస్తుల కోసం వేధించడం అత్యంత దుర్మార్గమని అన్నారు. వృద్ధులపై శారీరక, మానసిక, ఆర్థిక వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వృద్ధుల భద్రత, సంక్షేమం కోసం పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఇలాంటి వేధింపులకు గురైన వారు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

## “పేరు ఒకటి... పర్మిషన్ మరొకటి!”

(మొదటి పేజీ తరువాయి...)

అధికారి జారీ చేసిన షోకాజ్ నోటీసు ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

### ››› పేరు మార్చినా... పాఠశాలను మార్చలేరుగా.!

మండల విద్యాశాఖ అధికారి జారీ చేసిన ఆర్.సీ నం : ఎం ఆర్ సి /2282/2026 తేదీ : 21-05-2026 షోకాజ్ నోటీసులో స్పష్టంగా “బ్రైట్ గ్రామర్ స్కూల్” పేరుతో మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ, “గీతం బ్రైట్ స్కూల్” పేరుతో ప్రచారం, అడ్మిషన్లు, హోర్డింగులు నిర్వహించడం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. అయితే ఇంత పెద్ద బోర్డులు, హోర్డింగులు నెలల తరబడి వెలుగులో ఉండగా అధికారులు ఇప్పటివరకు ఏం చేశారు? “చూసీ చూడనట్లు” వ్యవహరించారా? లేక “చేతులు తడిచాయా?” అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ››› ఫైర్ సేఫ్టీ లేదు... భద్రత గాల్లోనేనా..?

ప్రస్తుతం కొనసాగుతున్న భవనం జీ ప్లస్-3 నిర్మాణం కాగా, ఫైర్ సేఫ్టీ అనుమతులు లేవన్న ఆరోపణలు ఉన్నాయి. పై అంతస్తుల్లో ప్రైవేట్ సంస్థలు అద్దెకు కొనసాగుతుండగా, కింద స్కూల్ నిర్వహించడం ఎంతవరకు సురక్షితం అనే ప్రశ్న తలెత్తుతోంది. “పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడితే... బాధ్యత ఎవరిది?” అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ››› కన్వెన్షన్ హాల్‌లో స్కూల్... నిబంధనలు బుట్టదాఖలేనా..?

గత విద్యాసంవత్సరంలో విఘ్నేశ్వర కాలనీలోని 'ధనలక్ష్మి ఏసీ కన్వెన్షన్' హాల్ కింది భాగంలో “గీతం స్కూల్” నిర్వహించినట్లు స్థానికులు చెబుతున్నారు. పాఠశాల నడపడానికి అవసరమైన పూర్తి అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. “చట్టం పేదలకేనా... డబ్బున్నవారికి వేరే రాజ్యాంగమా?” అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ››› లంచాల మత్తులో విద్యాశాఖ..?

జిల్లాలో అనుమతులు లేకుండా నడుస్తున్న పలు విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు మాత్రం శూన్యంగానే ఉన్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది అధికారులు పూటకో మాట చెబుతూ కాలయాపన చేస్తూ, విద్యా మాఫియాకు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. “గాడిదకు గంధం వాసన ఏమిటి” అన్న చందంగా జిల్లా వ్యాప్తంగా విద్యా శాఖ లో విద్యా ప్రమాణాల కంటే డబ్బులకే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు.




### ››› విద్యా వ్యవస్థ ప్రక్షాళన ఎప్పుడూ..?

విద్యాలయం అంటే విలువలు నేర్పాల్సిన స్థలం. కానీ ఇప్పుడు “బోర్డు ఒకటి – అనుమతి మరొకటి” అన్న పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా ఉన్నత అధికారులు వెంటనే స్పందించి అక్రమ పాఠశాలలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. “మొక్క చిన్నప్పుడే వంచాలి” అన్నట్లు ఇప్పటికైనా విద్యా శాఖ మేల్కొని చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరింత ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశముందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.

# జిల్లాలోని చెరువుల నుండి ఒండ్రు మట్టిని ఇటుక బట్టీలకు తరలించడాన్ని ఆపాలి

- ప్రజాసంఘాల ఐక్యవేదిక

**నారాయణపేట ప్రతినిధి మే 25 (ప్రజా జ్యోతి)**

జిల్లాలోని వివిధ చెరువుల నుండి ఉన్న మట్టిని ఎటుకబట్టేలకు తరలించడం జరుగుతున్నది. ఈ ఇటుక బట్టీలు పూర్తిగా చట్ట వ్యతిరేకంగా నిర్వహణను కొనసాగిస్తుండడం చే ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు నష్టాలు కలుగుతున్నాయని అందుకుగాను తక్షణం చెరువులలోని ఒండ్రు ను ఇటుక బట్టీ లకు తరలించడా న్ని వెంటనే నిలుపుదల చేయాలని చెరువులోని ఒండ్రును ఆయా గ్రామాల రైతుల వ్యవసాయ భూములకు ప్రభుత్వమే అందజేయు చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి ఈ రోజున విజ్ఞప్తిలేఖను ఇవ్వ డం జరిగింది. మక్తల్ తాలూకా పరిధిలోని చెరువులలోని వొండ్రును మట్టి మాఫియా అధికారులు కుమ్మక్కై రైతులకు వ్యవ



సాయ భూములకు ఒం డ్రు దక్కని పరిస్థితులను కల్పిస్తున్నారని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. మక్తల్ తాలూకా పరిధిలో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరిపోతున్నాయని చెత్త వ్యతిరేక చర్యలను పద్ధతులను కొనసాగించి ఉందును తరలిస్తున్నారని మక్తల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి తెలియజేసినప్పటికిని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని దాని ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతున్నదని వారు తెలిపారు. సంబంధిత అధికారుల కనుసన్నల్లోనే మట్టి మాఫియా అక్రమ పద్ధతులకు పాల్పడుతున్నదని కావున జిల్లా కలెక్టర్ గారు చరోవహించి వొండ్రు మట్టి తరలింపును ఆపదల చేయించాలని అక్రమ పద్ధతులు అవలంబిస్తున్నసంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్ ని కోరా రు. ఇటుక బట్టీల వల్ల వాతావరణం కాలుష్యం అవ్వడమే గాక రోడ్లన్నీ ధ్వంసం కాబడి తీవ్ర నష్టం జరుగుతున్నదని వారు వివరించారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులను వ్యవసారంగాన్ని కాపాడటంలో భాగంగా ఉండు మట్టిని వ్యవసాయ భూములకు అందించడానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక తరపున డి చంద్రశేఖర్ జిల్లా అధ్యక్షులు కుల నిర్మూలనా పోరాట సమితి, మద్దిలేటి మానవ హక్కుల కార్యకర్త, ఏజీ భుట్టో జిల్లా ఉపాధ్యక్షులు టి యు సి ఐ, పృధ్విరాజ్ అధ్యక్షులు అంబేద్కర్ యువజన సంఘం, జీర్గల్ నగేష్ మాదిగ దళిత నాయకులు, కొలిమి రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు కేవిన్పిఎస్, బి భాస్కర్ విద్యార్థి సంఘం నాయకులు, రాఘవేందర్ రెడ్డి రైతు సంఘం నాయకులు, అంజప్ప రైతు సంఘం లింగంపల్లి, లింగన్న జిల్లా ఉపాధ్యక్షులు కేవిన్పిఎస్, శివ కుమార్ పి కే యం నాయకులు, నర్సింలు విజయకుమార్ కార్యవర్గ సభ్యులు కేవిన్పిఎస్, తల్వార్ నరేష్ జగ్గలి వేణు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వేసవి శిబిరాలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే వేదికలు:ఎంఈఓ జి.సురేష్



**మల్దకల్ మే 25(ప్రజా జ్యోతి):**పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్‌లో నిర్వహించిన వేసవి శిబిరం–2026 ముగింపు సమావేశం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ జి.సురేష్ మాట్లాడుతూ,వేసవి శిబిరాలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే వేదికలని పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతో పాటు కళలు,క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్,ఏపీసీ చైర్మన్ సువర్ణమ్మ,ఎన్‌జీసీ జిల్లా కోఆర్డినేటర్ శ్రీధర్, ఎంఈఓ జి.సురేష్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు.శిబిరంలో విద్యార్థులు నేర్చుకున్న కళలు,సృజనాత్మక కార్యక్రమాలు,క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు,బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్,రాజు,లక్ష్మణ్,తిరుమలేష్,సుధాకర్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



**నారాయణపేట ప్రతినిధి మే 25 (ప్రజా జ్యోతి)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. సమీకృత ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్‌గా దేవర్ల కార్తీక్ నియామకం



**వనపర్తి, మే 25 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ లో ఈ నెల 22, 23, 24 తేదీల్లో నిర్వహించిన ఏబీవీపీ ప్రాంత అభ్యాస వర్గాలలో వనపర్తి జిల్లా కన్వీనర్‌గా దేవర్ల కార్తీక్‌ను రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ నియమించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలను ఏబీవీపీ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్తీక్‌కు జిల్లా కన్వీనర్ బాధ్యతలు రావడంతో ఏబీవీపీ నాయకులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నాగర్ కర్నూల్ మే 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**గత కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుని కుటుంబానికి చిన్ననాటి బాల్య స్నేహితులు ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. వివరాల్లోకి వెళితే సోమవారంబిజినపల్లి మండలం మహదేవన్ పెట్ గ్రామానికి చెందిన అనంతా రెడ్డి గత కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న 1995- 1996 ఎస్ఎస్సి గంగారం , మహాదేవన్ పెట్ బ్యాచ్ మిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం తమ వంతు సహాయంగా 30,000/ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులకు మిత్రులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవి, గంగాభవాని, సాదిక్ ,LIC శ్రీనివాసులు, నిరంజన్, శివకుమార్, దేవుల నాయక్, సూరిబాబు, శ్రీనివాసులు గౌడ్ , రవీందర్ మహమూద్, జైపాల్ రెడ్డి , సర్పంచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.



# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాలయాల్లో ఫీజులను నియంత్రించాలి

- విద్య వ్యాపారాన్ని నిర్మూలించి, ఉచిత నాణ్యమైన విద్యను అమలు చేయాలి.
- పి డి ఎస్ యు ,పి వై ఎల్ , పి ఓ డబ్ల్యు సంఘాల డిమాండ్



**నారాయణపేట ప్రతినిధి మే 25 (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి, పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి యస్ యు) – ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) – ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యూ) సంఘాల ఆధ్వర్యంలో నారాయణ పేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను సార్ గారికి వివిధ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ లక్ష్మి , పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, పి డి యస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ , కార్పొరేట్ (హైస్కూల్స్ & కాలేజీ) విద్యాసంస్థల యాజమాన్యాలు సామాన్య, మధ్యతరగతి ప్రజల అమాయకత్వాన్ని, ఆశలను, ఆసరాగా చేసుకుని అడ్డు అదుపు లేకుండా, రకరకాల పేర్లతో విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యారంగాన్ని వ్యాపారమయంగా మార్చి వేస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల కోసం, ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తూన్న ఫీజుల భారాన్ని మోయలేక ఉన్న కొద్దిపాటి ఆస్తిపాస్తులను సైతం అమ్ముకుంటూ ఆర్థికంగా, మానసికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి అదనపు సెక్షన్లు, బ్రాంచ్ లు నెలకొల్పుకుంటున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా వారి ఫీజుల దోపిడీకి కొమ్ముకాస్తూన్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నుండి ప్రజలను రక్షించాలని కోరారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఫీజుల భారంతో ఆర్థికంగా చితికిపోతున్న విషయాలు కో కొల్లాలనీ దీనిపై ప్రభుత్వం దృష్టికి ఎన్ని సార్లు తెచ్చిన ఏ మార్పు రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నత అధికారులు సమీక్షించుకొని ఫీజుల భారం నుండి ప్రైవేటు కార్పొరేటర్ల కబంధహస్తాల్లో చిక్కుకున్న తల్లిదండ్రులకు త్వరలోనే విముక్తి కల్పించాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు రాము, పి మధు, యం రాజు, పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి రాజు, నవనీత, శ్రీకాంత్, పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి , సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రాముని నగర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ



**వడ్డేపల్లి మే 25 (ప్రజా జ్యోతి):**జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం వెంకట్రామునగర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈ.శ్రీనివాసుల గౌడ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామ పంచాయతీకి స్వంత భవనం లేకపోవడంతో ప్రజలు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గత ఏడు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ పరిపాలన నిర్వహణ కోసం స్థానిక పాఠశాలలోని ఒక గదిని తాత్కాలిక కార్యాలయంగా ఉపయోగిస్తున్నామని చెప్పారు.గ్రామ పంచాయతీకి నూతన భవనం మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి ఏపీఎం ఎల్లప్ప,సీసీ నాగేశ్వరి,పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వరి,ఉప సర్పంచ్ టీ.గీత,వార్డు సభ్యులు సి. శ్రీనివాసులు,సి.జయరాములు,బి.మహేష్,ఆశా కార్యకర్త వీరమ్మ,వాటర్‌మన్ శేఖర్, టి.లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

- బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పెబ్బేటి వెంకటయ్య



**మహబూబ్‌నగర్, మే 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )** న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, న్యాయవాదిపై దాడి చేసి హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని పాలమూరు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పెబ్బేటి వెంకటయ్య అడ్వకేట్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కోర్టు ఆవరణంలో హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ పరిధిలో ఈ నెల 23న హైకోర్టు, వక్ఫ్ బోర్డ్ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్‌ను కారుతో ఢీకొట్టి దారుణంగా హతమార్చిన ఘటనను ఖండిస్తూ న్యాయవాదులు ర్యాలీ నిర్వహించి కోర్టు ఎదుట ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా పెబ్బేటి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డబ్బుల నరసింహారెడ్డి మాట్లాడుతూ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమల్లోకి తీసుకురావాలని, న్యాయవాదులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, బార్ మాజీ అధ్యక్షుడు కె. చంద్రమౌళి, జాకీర్, స్వదేశ్, లక్ష్మారెడ్డి, హలీమ్, మహిళా న్యాయవాది నేహశ్రీ, కమిటీ సభ్యులు విష్ణువేద, మహేష్ కుమార్, వంశీకృష్ణ, ఎం.డి. తహెర్, మద్వారాజ్, శ్రీశైలం తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా





**మహబూబ్‌నగర్, మే 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి పోషణ కార్యక్రమం స్టాల్‌ను, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6వ తేదీ నుంచి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి వారం ఒక్కో థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు పోషకాహార లోపం లేకుండా సమతుల్య ఆహారం తీసుకునేలా అంగన్‌వాడీ టీచర్లు మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పాటిస్తూ జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండేలా సామూహిక పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయల ద్వారా తక్కువ ఖర్చుతోనే మంచి పోషక విలువలు, విటమిన్లు పొందవచ్చని తెలిపారు. అందుబాటులో ఉన్న దినుసులతో పోషక విలువలు కలిగిన వంటకాల తయారీపై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. మెడికల్ క్యాంపులో మహిళలకు ఐరన్ శాతం పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు అవసరమైన పోషకాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సక్రమంగా అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా స్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో కూడిన పోషకాహార పదార్థాలతో తయారు చేసిన వంటకాలను ప్రదర్శించారు. అలాగే ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని గర్భిణీ స్త్రీలకు రక్తహీనత (అనీమియా) పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో నర్సింహులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లలో చేనేత రంగానికి తగిన ప్రాధాన్యం కల్పించాలి

- చేనేత హక్కుల సాధన సభలో నాయకుల డిమాండ్





**గద్వాల మే 25(ప్రజా జ్యోతి):** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన చేనేత హక్కుల సాధన సభలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల బడ్జెట్‌లలో చేనేత రంగానికి తగిన ప్రాధాన్యం కల్పించడం లేదని నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీసీ రాజాధికారం ఫోరం వ్యవస్థాపకులు టి. చిరంజీవులు మాట్లాడుతూ,దేశ ఆర్థిక వ్యవస్థకు,గ్రామీణ ఉపాధికి చేనేత రంగం కీలకమైనదైనా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల సంక్షేమానికి సరిపడ నిధులు కేటాయించడం లేదన్నారు.చేనేత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నప్పటికీ,పెద్ద పరిశ్రమలకు ఇచ్చే ప్రాధాన్యతను చేనేత రంగానికి ఇవ్వడం లేదని విమర్శించారు.చేనేత కార్మికులు తయారు చేసే వస్త్రాలకు సరైన మార్కెట్ సదుపాయం లేకపోవడం, ముడి సరుకుల ధరలు పెరగడం,విద్యుత్ చార్జీలు అధికమవడం,మధ్యవర్తుల దోపిడీ పెరగడం వల్ల చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. అయినప్పటికీ బడ్జెట్‌లలో చేనేతకు ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించకపోవడం బాధాకరమని తెలిపారు.చేనేత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ఎర్ర మాధవ వెంకన్న,మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ మాట్లాడుతూ,చేనేత కార్మికుల సమస్యలు ప్రభుత్వాలకు కనిపించడం లేదన్నారు.చేనేత రంగం కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా భారతీయ సంప్రదాయానికి ప్రతీక అని పేర్కొన్నారు.అలాంటి రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.కేంద్ర,రాష్ట్ర బడ్జెట్‌లలో చేనేతకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి చేనేత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.చేనేత కార్మికులకు పెన్షన్,ఆరోగ్య బీమా, విద్యా సహాయం,మగ్గాల ఆధునీకరణకు సబ్సిడీలు,నూలు ధరలపై రాయితీలు,మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని కోరారు.చేనేత సహకార సంఘాలను బలోపేతం చేసి, ప్రభుత్వ స్థాయిలో చేనేత ఉత్పత్తుల కొనుగోళ్లను పెంచాలని సూచించారు.యువత చేనేత వృత్తి వైపు రావాలంటే ఉపాధి హామీతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించాలని అన్నారు. సభలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ,చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేస్తే వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చేనేత హక్కుల సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు, 36వ, వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, 9వ,వార్డు కౌన్సిలర్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రామలింగేశ్వర కాంబ్లే,చేనేత రాష్ట్ర ఐక్యవేదిక కార్యదర్శి మేడం రామకృష్ణ,గద్వాల మున్సిపల్ మాజీ చైర్మన్ అక్కల రమాదేవి, పద్మశాలి పట్టణ సేవా సంఘం కార్యదర్శి సాయిబాబా,కే.వీరస్వామి,శ్రీకాంత్,పాశం యాదగిరి (జర్నలిస్ట్), జె.నరేందర్ (టీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి),గద్వాల పట్టణ పద్మశాలీలు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటకు ఘన శ్రీకారం

- జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమీక్ష సమావేశం
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ
- “బడిమానేసిన ప్రతి చిన్నారి మళ్లీ బడిబాట పట్టాలి”
- అధికారులకు జిల్లా కలెక్టర్ CH ప్రియాంక స్పష్టమైన ఆదేశాలు





**నారాయణపేట ప్రతినిధి మే 25 (ప్రజా జ్యోతి)** జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో విజయవంతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో బడిబాట కార్యక్రమ అమలు, నమోదు లక్ష్యాలు, గ్రామస్థాయి ప్రచార కార్యక్రమాలు, పాఠశాలల సిద్ధతపై విస్తృతంగా చర్చించారు.జిల్లాలో బడిమానేసిన పిల్లలు, ఇప్పటివరకు ఏ పాఠశాలలోనూ నమోదు కాని విద్యార్థులు, బడి ఈడు గల బాలబాలికలను ప్రత్యేక సర్వేల ద్వారా గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. గ్రామాలు, తండాలు, కాలనీల వారీగా ఇంటింటి సర్వే నిర్వహించి ఒక్క చిన్నారి కూడా విద్యకు దూరం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

**“ప్రతి పాఠశాల – ప్రత్యేక కార్యాచరణ”** గత మూడు సంవత్సరాల నమోదు వివరాలను విశ్లేషించి ఈసారి మరింత మెరుగైన నమోదు సాధించేలా ప్రతి పాఠశాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. అవకాశం ఉన్న పాఠశాలల్లో అధిక శాతం నమోదు పెరిగేలా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

**పాఠ్యపుస్తకాల పంపిణీ – ఆన్లైన్ నమోదు...** ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, ఇంగ్లీష్ మీడియం, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాలు వంటి సౌకర్యాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి వెంటనే పాఠ్యపుస్తకాలు అందజేసి, సంబంధిత వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

**ప్రజా భాగస్వామ్యంతో బడిబాట...** బడిబాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆలుమ్ని కమిటీలు, ఆప్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గ్రామ సభలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, తల్లిదండ్రుల సమావేశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు.

**దశలవారీగా బడిబాట కార్యక్రమాలు....** బడిబాట కార్యక్రమంలో భాగంగా మే 14న తల్లిదండ్రులు, స్వయం సహాయక సంఘాలు, ఆప్ కమిటీ సభ్యులతో సమావేశాలు, మే 21న అంగన్‌వాడీ టీచర్లు మరియు తల్లుల కమిటీలతో సమావేశాలు, మే 28న యువత మరియు గ్రామ నాయకులతో సమావేశాలు నిర్వహించనున్నారు. జూన్ 3న గ్రామసభలు, జూన్ 4 నుంచి 10 వరకు ఇంటింటి సర్వేలు, విద్యార్థుల నమోదు కార్యక్రమాలు చేపట్టనున్నారు. జూన్ 12 నుంచి 19 వరకు పాఠశాల స్థాయిలో స్వాగత కార్యక్రమాలు, ఫౌండేషన్ లిటరసీ, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, డిజిటల్ అవగాహన, క్రీడా దినోత్సవాలు నిర్వహించనున్నట్లు సమావేశంలో వివరించారు.

**ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంపు...** ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న డిజిటల్ తరగతులు, క్రీడా సదుపాయాలు, లైబ్రరీలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్, విద్యార్థుల సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు, వివిధ జిల్లా శాఖల అధికారులు, సీఎంఓ రాజేంద్రకుమార్, ఏ ఎమ్ ఓ విద్యాసాగర్ మరియు జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ ఊరు బంగారమయం... మా ఊరు గుంతలమయం






- భూపాల్ సిపిఎం రాష్ట్ర నేత.

**నారాయణపేట ప్రతినిధి మే 25 (ప్రజాజ్యోతి)** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన సోంత గ్రామం కొండారెడ్డిపల్లిని 200కోట్ల రూపాయలతో అంగరంగ వైభవంగా తీర్చిదిద్దుతున్నారు .మా ఊర్లు మాత్రం రోడ్లు గుంతలమయం, చీకట్లో జీవిస్తున్నామని సిపిఎం రాష్ట్రనాయకులు కామ్రేడ్ భూపాల్ అన్నారు. అధ్వానమైన రోడ్లు బాగు చేయాలని సోమవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ పార్కు దగ్గర భారీ ధర్నా చేసారు. ఈ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నారాయణపేట జిల్లాలో ముఖ్యం గా నారాయణపేట నియోజకవర్గం లో ఏ గ్రామం చూసిన గుంతల రోడ్డు దర్శనమిస్తున్నాయని, ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోవడం లేదని అని అన్నారు . గత ప్రభుత్వం చేపట్టిన పనులను కూడా పూర్తి చేయలేకపోవడం నేటి పాలకులు మన ప్రాంతం పై చూయిస్తున్నా వివక్షత నేనని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం గారూ 514 కుటుంబాలు కలిగిన తన గ్రామంలో ప్రతి కుటుంబానికి సోలార్ సిస్టం , గ్రామంలో అంతర్గత మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటుకు 18 కోట్ల రూపాయలు కేటాయించారని కానీ పురాతనమైన నారాయణపేట మున్సిపాలిటీకి అంతర్గత మురుగునూటి వ్యవస్థ ఏర్పాటు చేయాలన్న ధ్యాసే లేదన్నారు. పక్కనున్న కొడంగల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి డబల్ రోడ్డు వేస్తున్నారు వేల కోట్ల రూపాయలు గుమ్మరిస్తున్నారు తన నియోజకవర్గ మీద తన సొంత గ్రామం మీద ఉన్న ప్రేమ పక్కనే ఉన్న నారాయణపేట నియోజక వర్గం పైన ఎందుకు లేదని తన పాలన వివక్షతతో కూడుకున్న పాల నగా కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఈ వివక్షత పాలనపై ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేసేందుకు ముందుకు రావాలని, ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రవాణా వ్యవస్థ ఏ ప్రాంతానికి అయినా అభివృద్ధికి సూచిక అన్నారు . అయితే నారాయణపేట నియోజకవర్గం మాత్రం రవాణా వ్యవస్థలో పూర్తిగా క్షీణస్థాయిలో ఉందన్నారు . రోడ్డు, రైల్వే, విమాన యానం తదితర రవాణా సౌకర్యాలకు నారాయణపేట ప్రజలు నోచుకోవడం లేదన్నారు. ఇది పాలకుల పాపమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివక్షతతో పరిపాలన కొనసాగిస్తే భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు . సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో నుంచి మక్తల్, మరికల్ ,కోయిలకొండ, యానగుంది, మద్దూర్ ముఖ్యమైన రహదారులు ధ్వంసమై ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయడంలో పాలకులు తీవ్రమైన నిర్లక్ష్యం కనబరుస్తున్నారు. అని విమర్శించారు. గత పది రోజులుగా జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్ల సమస్యలపై సర్వేలు చేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నామని తెలిపారు. కోటకొండ, మక్తల్, దామరగిద్ద ల నుంచి బైక్ యాత్రలతో నారాయణపేట జిల్లా కేంద్రంకు చేరుకు న్నారు. జిల్లా కేంద్రంలోని భారం భావి నుంచి ప్రధానమైన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ పార్కు దగ్గర భారీ ధర్నా చేశారు. ఈ ధర్నాకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండమీది బలరాం అధ్యక్షత వహించగా, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గా సభ్యులు కామ్రేడ్ గోపాల్, అంజిల య్య గౌడ్ , పుంజనూరు ఆంజనేయు లు. జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప, జోషి, గోవిందరాజ్, కాశప్ప నరహరి, మహేష్ కుమార్ గౌడ్ బొమ్మను పాడు బలరాం ,పవన్, మల్లేష్, గోవిందు, ప్రసంగించారు డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రం కలెక్టరేట్ లోని ఏవో అందజేశారు.

## వీధి కుక్కల స్వైరవిహారం

- 21వ వార్డులో బాలుడిపై దాడి



**నాగర్ కర్నూల్ : మే 25 (ప్రజా జ్యోతి)** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ, వార్డులో వీధి కుక్కలు మళ్ళీ రెచ్చిపోయాయి. వార్డులో ఒంటరిగా తిరుగుతున్న చిన్నారులపై దాడులకు తెగబడుతున్నాయి.సోమవారం ఆడుకుంటున్న బాలుడిపై వీధి కుక్క ఒక్కసారిగా దాడి చేసి బాలుడి నడుము కింది భాగంలో కుక్క కరవడంతో గమనించిన స్థానికులు కుక్కలను తరిమికొట్టారు.వార్డు పరిధిలో కుక్కల బెడద రోజు రోజుకూ మరీ తీవ్రంగా మారుతుందని పిల్లలను ఇళ్ల నుండి బయటకు పంపించాలన్నా, వృద్ధులు రోడ్లపై నడవాలన్నా భయాందోళనలకు గురవుతున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో వీధి కుక్కలు విపరీతంగా పెరుగుతున్నా,మున్సిపల్ అధికారులు మరియు పశువైద్య శాఖ వారు ఎలాంటి నివారణ చర్యలు చేపట్టడం లేదని గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ యంత్రాంగం పట్టించుకోలేదని పట్టణ ప్రజలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి 21వ,వార్డుతో పాటు పట్టణ వ్యాప్తంగా వీధి కుక్కల బెడదను అరికట్టడానికి తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టి వీధి కుక్కల నుండి రక్షణ కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పోలీస్ ప్రజవాణి కి 11 ఫిర్యాదులు



**నాగర్ కర్నూల్ : మే 24 (ప్రజా జ్యోతి)** జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో ఫిర్యాదు దారుల నుండి 11 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ స్వీకరించి ఫిర్యాదుదారుల సమస్యలను విని చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ననుండి వచ్చిన ఫిర్యాదులలో భూమికి సంబంధించిన అర్జీలు 03,తగు న్యాయం సంబంధించి 06,భార్య భర్తల పంచాయతీకి సంబంధించి 02 ఫిర్యాదులు స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ కి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుని సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ అన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను సంయుక్తంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



**మహబూబ్‌నగర్, మే 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోళ్లు పారదర్శకంగా, వేగవంతంగా జరిగేలా జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా మరియు జిల్లా ఎస్పీ దరావత్ జానకి సంయుక్తంగా అడ్డాకల్ మండలంలోని వేముల గ్రామం వరి కొనుగోలు కేంద్రాన్ని, అడ్డాకల్ గ్రామంలోని రైస్ మిల్లును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులతో నేరుగా మాట్లాడి ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, టోకెన్ల జారీ, రవాణా తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రైస్ మిల్లులో నిల్వలు, ధాన్యం దిగుమతి–ఎగుమతి ప్రక్రియ, మిల్లింగ్ పనితీరును పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా చూడాలని, కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వరి కొనుగోలు ప్రక్రియలో ఎక్కడైనా అక్రమాలు, అవినీతి లేదా రైతులను ఇబ్బందులకు గురిచేసే పరిస్థితులు తలెత్తకుండా రెవెన్యూ, సివిల్ సప్లైస్, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపడుతున్న వరి కొనుగోలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

## బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన నిఘా



**మహబూబ్‌నగర్, మే 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పశువుల అక్రమ రవాణా జరగకుండా నిరోధించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా మరియు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. సోమవారం అడ్డాకల్ టోల్‌గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను జిల్లా కలెక్టర్ ఎస్పీ సంయుక్తంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ అధికారులకు పశువుల రవాణాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## ఇందిరా మహిళాశక్తి భవనానికి షాంఖుస్థాపన చేసిన ఎంమ్మెల్సీ దామోదర్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : మే 25 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముద్దునూర్ గ్రామంలో సోమవారం మహిళా వారోత్సవాల సందర్భంగా ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ సురభి ఊర్మిళ,మార్కెట్ కమిటీ చైర్మన్ వేనేపల్లి రమణారావు,ఉపసర్పంచ్ ఎనమల కురుమయ్య, వార్డు సభ్యులు,గ్రామ సంఘం అధ్యక్షులు జక్క నిర్మలమ్మ,పిట్ల సైదమ్మ,ఏపిఎం యాదగిరి,సీసీలు రాము,వివో ఏ లు ధర్మయ్య,వీరేష్,గ్రామ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# చెత్తాచెదారం ట్రాక్టర్ల ద్వారా తీసుకువచ్చి వరిదల చెరువులో పోస్తున్నా మునిసిపల్ సిబ్బంది







**కొల్లాపూర్, మే 25, (ప్రజా జ్యోతి)** పర్యటక రంగానికి కేంద్రం హిందువు సోమశిల అంటేనే పర్యటక కేంద్రం కానీ సోమశిలకు వెళ్లే దారిలో వరిదల చెరువు కట్ట దగ్గర రోడ్డు పక్కల చెత్తను డంపింగ్ యార్డ్ గా మార్చి ట్రాక్టర్లతో తీసుకువచ్చి పారపోస్తున్నారు కొల్లాపూర్ మున్సిపల్ సిబ్బంది. కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో 25 సంవత్సరాల పరిపాలనలో కూడా డంపింగ్ యార్డ్ లేదా అని బి.జె.వై.ఎం. కొల్లాపూర్ మాజీ కన్వీనర్ రమేష్ రాథోడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వారు సోమవారం ప్రజావాణిలో ఆర్డీవో కు వినతి పత్రం ఎమ్మార్వో వినతిపత్రం సమర్పించారు ఈ విషయంకైనా రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా స్పందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొల్లాపూర్ ఎమ్మెల్యే , రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక ప్రదేశాలుగా చెరువులను అభివృద్ధి చేస్తున్నాం... సుందరీకరిస్తున్నాం.. అంటూ గొప్పలు చెప్పుకుంటుంటే కొల్లాపూర్ మున్సిపాలిటీ సిబ్బంది మాత్రం చెరువులలో చెత్తను పారబోస్తూ మురికి కూపాలు గా మారుస్తున్నారని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం బి జె వై ఎమ్ మాజీ కన్వీనర్ రమేష్ రాథోడ్ విమర్శించారు.కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని సోమశీల పర్యాటక ప్రాంతానికి వెళ్లే చెరువును పర్యాటక ప్రదేశము గా సుందరీకరిస్తున్నామని కొల్లాపూర్ శాసనసభ్యులు,, మంత్రి జూపల్లి కృష్ణారావు చెబుతూ కోట్ల రూపాయలను చెరువు సుందరీ కరణ కొరకు కేటాయిస్తుంటే కొల్లాపూర్ మున్సిపాలిటీ సిబ్బంది కొల్లాపూర్ లోని చెత్తా చెదారం ను ట్రాక్టర్ల ద్వారా తీసుకువచ్చి వరిదేల చెరువులో పోస్తున్నారని దీనితో పచ్చటి పొలాలున్న వర్దేలచెరువు మురికి కూ పము గా మారిపోతున్నదని ఆయన విమర్శించారు.పర్యాటక ప్రాంతాలుగా చెరువులను తీర్చిదిద్దుతున్నాం అంటూ గొప్పలు చెప్పుకుంటూ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు మీ ఇలాకా కొల్లాపూర్ మున్సిపాలిటీ సిబ్బంది చెరువులను ఇలా ఖరాబు చేస్తుంటే మీరెందుకు చూస్తూన్నారా..? కళ్ళు మూసుకొని ఊరుకుంటున్నారా..? చెరువులలో చెత్త పోస్తున్న కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని రమేష్ రాథోడ్ కొల్లాపూర్ శాసనసభ్యులు, రాష్ట్రఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ను,అలాగే కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులను డిమాండ్ చేశారు.

## నారాయణ పేట్ లో రేపటి జెండా పండుగ కు ఏర్పాట్లు పూర్తి






**నారాయణపేట ప్రతినిధి మే 25 (ప్రజా జ్యోతి )** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క గారి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ తెలంగాణ రక్షణ సేన జెండా పండుగను ఈనెల అనగా మే 20 నుండి జూన్ 20 వరకు ప్రతి నియోజకవర్గం, మున్సిపాలిటీ, మండలం అదేవిధంగా గ్రామస్థాయిలో భారీ ఎత్తున నిర్వహించాలని అలాగే పార్టీ యొక్క విధి విధానాలు మరియు తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ముందుకు సాగుతూ అదేవిధంగా పార్టీ యొక్క పాంచ జన్య సూత్రాలైన ఉచిత విద్య,ఉచిత వైద్యం, మహిళా మరియ యువత ఉపాధి కల్పన,రైతు రాజ్యాన్ని తీసుకురావడంతోపాటు అందరికీ సామాజిక న్యాయం విద్య,ఉద్యోగం,ఉపాధి మరియు రాజకీయంలో కల్పించడం కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ నినాదం బీసీ సామాజిక న్యాయం కోసం మరియు మహిళల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరటం బలమైన నినాదంతో మన ఉమ్మడి జిల్లా జోగులాంబ అమ్మవారి ఆశీర్వాదంతో ఒక శక్తిగా ముందుకు సాగుతున్న మన కవితక్క గారికి మన నారాయణపేట జిల్లా ప్రజలు యువకులు , మహిళలు మరియు విద్యార్థులకు,రైతులకు పేరుపేరునా ధన్యవాదాలు మన పార్టీ టిఆర్ఎస్ నీ ఆశీర్వదించి మీ మనసుకు అత్తుకొని మీ పార్టీగా ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలుపుతున్నాము. అదేవిధంగా ఈ జెండా పండుగను మన నారాయణపేట జిల్లా కేంద్రం నందు రేపు ఉదయం 10 గంటలకు వివేకానంద పార్కు నందు జండా ఎగరవేయడం జరుగుతుంది కావున ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని అలాగే కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి. మన జెండా లోనే పసుపు రంగు బీసీ ఆత్మగౌరవానికి,నీలం రంగు సామాజిక న్యాయానికి,ఆకుపచ్చ రంగు రైతు పరిరక్షణ దేయంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకత్వం నుంచి రాష్ట్ర నాయకులు పుల్లూరి శ్రీనివాస రావు గారు స్టేట్m అబ్జర్వర్,రాష్ట్ర ఐటీ వింగ్ నుండి అశోక్ కుమార్ గారు మరియు నారాయణపేట జిల్లా అబ్జర్వర్ గా నియమితులైన డాక్టర్ ఈ కృష్ణ కిషోర్ ముదిరాజ్ ఓయు పాల్గొన్నారు.అలాగే మన నారాయణపేట జిల్లా ప్రెసిడెంట్ మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ గవినోళ్ల శ్రీనివాస్ మరియు జిల్లా కార్యకర్తల ఆధ్వర్యంలో జండా పండుగ నిర్వహించబడుతుంది.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి



**కల్వకుర్తి,మార్చ్ 25 (ప్రజా జ్యోతి ):** కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయిందని తెలుసుకున్న వ్యవసాయ మండల అధికారి సురేష్ కుమార్ సోమవారం జీడిపల్లి గ్రామంలో రైతులతో కలిసి వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వర్షానికి తడిసిన ధాన్యం పై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వారి వెంట గ్రామ ఏ ఈ ఓ రైతులు ఉన్నారు.

## బాధితునికి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నేత....

- సుర గౌని నిర్మల నిరంజన్ గౌడ్





**కొల్లాపూర్, మే 25, (ప్రజా జ్యోతి)** మానవసేవే మాధవసేవ అనే నినాదంతో సేవా కార్యక్రమాలు చేస్తున్న కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామానికి చెందిన సుర గౌనీ నిర్మల నిరంజన్. సోమవారం రోజు బోయల పల్లె గ్రామానికి చెందిన బాధితుడు ఆవుల రాజు తండ్రి నాగన్న తల్లి మల్లమ్మ గత రోజుల కిందట రామాపురం గ్రామం సమీపంలో దగ్గర బైక్ కారు ఆక్సిడెంట్ కావడంతో ప్రమాదానికి గురై హైదరాబాద్ చికిత్స పొంది, తన సొంత నివాసానికి వచ్చిన సందర్భంగా వారిని బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ గౌడ్ సతీమణి నిర్మల గౌడ్, విషయం తెలుసుకుని బాధితుని నివాసానికి వెళ్లి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయముగా అందజేశారు. ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు గ్రామాల మోకాపైకి వెళ్లి ఎండలు ఎక్కువ ఉన్నందున కూలీలకు మజ్జిగ ప్యాకెట్ పంపిణీ చేసిన సామాజిక బాధ్యతగల సుర గౌని నిర్మల నిరంజన్ గౌడ్ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. వారితోపాటు భార్య భర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరాలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే వేదికలు

- మార్చాలసర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి





**కల్వకుర్తి,మే 25 (ప్రజా జ్యోతి ):** వేసవి శిబిరాలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే వేదికలు అని స్థానిక సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాలలో నిర్వహించిన వేసవి శిబిరం–2026 ముగింపు సమావేశంలో స్థానిక సర్పంచ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,వేసవి శిబిరాలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే వేదికలని పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతో పాటు కళలు,క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ, ఉపసర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు కిషోర్, ఉపాధ్యాయులు, డాన్స్ మాస్టర్ రాజు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలిసెట్, టీజీఐఆర్‌సెట్‌లో మెరిసిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ అభినందనలు



**వనపర్తి, మే 25 (ప్రజాజ్యోతి):** పాలిసెట్, టీజీఐఆర్‌సెట్–2026 ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విజ్ఞం అకాడమీ విద్యార్థులను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం, సాధారణ కుటుంబ నేపథ్యం, ప్రభుత్వ పాఠశాలలు విజయానికి అడ్డంకులు కాదని విద్యార్థులు నిరూపించారని తెలిపారు. క్రమశిక్షణ, తల్లిదండ్రుల త్యాగం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, విద్యార్థుల పట్టుదల కలిసి వస్తేనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, వ్యర్థ అలవాట్లకు దూరంగా ఉండి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించగలడన్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నత విద్యాభ్యాసం చేసి మంచి ఉద్యోగాలు సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు న్యాయం చేస్తాం: జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



**వనపర్తి, మే 25 (ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసుశాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఆమె స్వయంగా వినతులు స్వీకరించారు. బాధితులు వివరించిన సమస్యలను ఓర్పుతో విన్న ఎస్పీ, ప్రతి ఫిర్యాదును పరిశీలిస్తూ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు చట్టపరంగా త్వరితగతిన న్యాయం అందించాలని సూచించారు. ప్రజల్లో పోలీసుశాఖపై విశ్వాసం మరింత పెరిగేలా అధికారులు పనిచేయాలని తెలిపారు. ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి స్పందించిన ఎస్పీ తీరుపై ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగిందన్నారు. ప్రజావాణిలో మొత్తం 11 ఫిర్యాదులు అందగా, వాటిలో 3 భార్యాభర్తల వివాదాలు, 4 భూ వివాదాలు, 4 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని తెలిపారు.

## హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహణ

- హిందుత్వం, ధర్మ పరిరక్షణపై వక్తల పిలుపు



**గండీడ్ (ప్రజా జ్యోతి), మే 25:** గండీడ్ మండల పరిధిలోని రుసుంపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో హిందూ సమ్మేళనం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా శ్రీ వసుదేవ శ్రీధర్ హాజరై హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి సంప్రదాయాల గొప్పతనంపై ప్రసంగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వివేకానంద సేవ సమితి రాష్ట్ర ప్రచారకులు శ్రీ కృష్ణ స్వామి గారు యువత హిందుత్వ భావజాలాన్ని అలవరుచుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. మహిళా వక్త శ్రీమతి మఠం అన్నపూర్ణ మహిళలు ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి పోతగల గౌరమ్మ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రుసుంపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎల్లప్పుడూ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. ఈ హిందూ సమ్మేళనంలో రుసుంపల్లి గ్రామస్తులతో పాటు చిన్న వార్వల్, పెద్ద వార్వల్, సాలార్ నగర్, వడ్డే గుడిసెలు, గాది ర్యాల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అడుగుల భజన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తి వాతావరణాన్ని నెలకొల్పింది. కార్యక్రమంలో వక్తలు హిందుత్వం అంటే కేవలం మతం కాదని, అది భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, సేవా భావం, కుటుంబ విలువల సమాహారమని పేర్కొన్నారు. యువత ధర్మ మార్గంలో నడుస్తూ సమాజంలో సద్భావన, ఐక్యత పెంపొందించాలని సూచించారు. రుసుంపల్లి గ్రామంలో ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం గ్రామ ప్రజల భక్తి భావనకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు.

## వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**గండీడ్( ప్రజా జ్యోతి ) మే 25** మహబూబ్‌నగర్ జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో గండీడ్ మండల వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నూతన కమిటీని సోమవారం వెన్నచేడ్ గ్రామంలో ఘనంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, పెద్దలు, యువకులు పాల్గొని సంఘ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా రాజేశ్వర్, గౌరవ అధ్యక్షులుగా శివ మల్లప్ప, ప్రధాన కార్యదర్శిగా వజ్రపతి, కోశాధికారిగా భద్రేశ్వర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. సభలో వీరశైవ ధర్మం, బసవన్న బోధనలు, సమాజ ఐక్యత, యువతలో ఆధ్యాత్మిక విలువల పెంపు వంటి అంశాలపై చర్చించారు. వీరశైవ లింగాయత్ సమాజానికి చెందిన ప్రతి కుటుంబం సంఘంతో అనుసంధానం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వీరశైవ గ్రంథాల ప్రాముఖ్యత, వాటిలోని భావాలు, నియమావళి గురించి వివరించారు. బసవేశ్వరుని వచనాలు సమానత్వం, సేవా భావం, నిజాయితీ, "కాయకమే కైలాసం" అనే సిద్ధాంతాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. సమాజ సభ్యులు పరస్పర గౌరవంతో, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ సంఘ నియమావళిని పాటించాలని సూచించారు. కమిటీ ఎన్నిక అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. సమాజ సేవ, సంఘ ఐక్యత, యువత అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు సహాయం, పేద కుటుంబాలకు అండదండలు, ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, వివిధ గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలి

- కల్వకుర్తి మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ ఉమ్లి హనుమనాయక్...
- జేపీనగర్ అంగన్వాడీ కేంద్రంలోఘనంగామహిళా వారోత్సవాలు...



**కల్వకుర్తి,మే 25 (ప్రజా జ్యోతి ):** మహిళలు జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ ఉమ్లి హనుమనాయక్ సూచించారు.సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు జేపీనగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన మహిళా ఆరోగ్య వారోత్సవాల్లో మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉమ్లి హనుమనాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉమ్లి హనుమనాయక్,అంగన్వాడీ టీచర్ తో కలిసి మహిళలకు ఆరోగ్య పోషణతో పాటు అభివృద్ధి సాధికారత,వంటల పోటీలు గర్భిణి స్త్రీలు బాలింతలకు పోషకాల గురించి ప్రతిజ్ఞలు చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది,ఆశ వర్కర్ కార్యకర్తలతో పాటు మహిళలు,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- స్థానిక సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి
- మార్చలలో మహిళా సమైక్య భవనానికి భూమి పూజ



**కల్వకుర్తి,మే 25 (ప్రజా జ్యోతి)** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి పేర్కొన్నారు సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో మహిళ సమైక్య భవనానికి సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిజాముద్దీన్, ఏ ఈ, ఏపీఎం, సీసీ, మహిళా సంఘం సభ్యులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలి

- స్థానిక సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి



**కల్వకుర్తి,మే 25 (ప్రజా జ్యోతి ):** మహిళలు జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని మార్చల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డిసూచించారు.సోమవారం మార్చల గ్రామంలో హై స్కూల్లో నిర్వహించిన మహిళా ఆరోగ్య వారోత్సవాల్లో నిర్వహించారు. సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, అంగన్వాడీ టీచర్ తో కలిసి బాలింతలకు పోషకాల గురించి ప్రతిజ్ఞలు చేయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ నిజాముద్దీన్, ప్రధానోపాధ్యాయులు చిరంజీవి, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు కిషోర్, అంగన్వాడీ సిబ్బంది,ఆశవర్కర్ కార్యకర్తలతో పాటు మహిళలు,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**నర్వమే 25 ప్రజా జ్యోతి** నారాయణ పేట జిల్లా నర్వ మండలం లంకాల గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల వద్ద కూలీలకు వారస్ ప్యాకెట్లను అందజేయడం జరిగింది, పరిశీలించారు, సోమవారం సర్పంచ్ శివ కుమార్ రెడ్డి గారి ఆదేశానుసారం గ్రామ ఉప సర్పంచ్ విజయ్ రామ్ ఉపాధి హామీ కూలీలను కలిసి పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎండలు ఎక్కువ గా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్ప ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు, ఇట్టి కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రాజబాబు ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి మేలు చేసే జీలుగు జనుము విత్తనాలను వినియోగించాలి

- **మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి**
- **రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ కేంద్రం ప్రారంభం**



**జడ్చర్ల, మే 25 ( ప్రజా జ్యోతి )**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జడ్చర్లలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం-2లో రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి గోపీనాథ్ మాట్లాడుతూ అధికంగా యూరియా ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు భూ కాలుష్యం, వాతావరణ కాలుష్యం కూడా పెరుగుతున్నాయని తెలిపారు.రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, భూమికి మేలు చేసే జీలుగు జనుము విత్తనాలను వినియోగించాలని సూచించారు. రైతులకు ఉపయోగకరంగా ఉండే ఈ విత్తనాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, బుర్ల వెంకటయ్య, బుక్క వెంకటేశం, మీనాజోద్దీన్, ఆగ్రో రైతు సేవా కేంద్రం నిర్వాహకులు అమర్నాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాజా అల్లిముద్దీన్, చింతగుంట లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు అనుప కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్లు రమేష్, కుమ్మరి రాజు, మాజీ సర్పంచ్ గుండు వెంకటేష్, తుంగ రఘు, చాగంటి రఘు, బత్తుల బాలు, నక్క రాఘవేందర్, మన్నన్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ 'బస్తీ బాట' కార్యక్రమం

**జడ్చర్ల, మే 25 ( ప్రజా జ్యోతి )**జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు బాలాజీ నగర్‌లో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో 'బస్తీ బాట' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తెలంగాణ దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ కొంగలి శ్రీకాంత్ అడ్వకేట్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పీఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన, పీఎం విశ్వకర్మ, ముద్ర యోజన, భీమా, పెన్షన్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.డాక్టర్ కొంగలి శ్రీకాంత్ మాట్లాడుతూ బాలాజీ నగర్‌లోని డ్రైనేజీ, రోడ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పెన్షన్ల వంటి సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే 'బస్తీ బాట' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నడిమింటి శ్రీనివాసులు, బాలకృష్ణ, జగదీష్, కృష్ణ, అంజనేయులు, విష్ణు, అరుణ్, పవన్, లక్ష్మణ్, కిరణ్ కుమార్ తదితరులు, మహిళలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**
- **ప్రజావాణిలో 186 వినతుల స్వీకరణ**



**మహబూబ్‌నగర్, మే 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజావాణిలో ఫిర్యాదుదారులనుంచి వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి అర్జిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను జిల్లా కలెక్టర్ శ్రద్ధగా విన్నారు. ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అర్జిదారులకు హామీ ఇచ్చారు.ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా పరిశీలించి, సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, జిల్లా సంక్షేమం, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 186 వినతులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాం రెడ్డి, జడ్పీసీఈఓ, ఇంచార్జి డీపీఓ వెంకట రెడ్డి, డీఆర్డీఓ నరసింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి

- **: ఎంఈఓ కె. మంజులాదేవి**
- **జడ్చర్ల మండల ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ**



**జడ్చర్ల, మే 25 ( ప్రజా జ్యోతి )**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జడ్చర్ల మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కె. మంజులాదేవి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాలల వారీగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉం చుకుని తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల వంటి విద్యా సామగ్రి ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవింద్ నాయక్, ఉపాధ్యాయులు వెంకటయ్య, సీఆర్‌పీలు ఎం. వాచ్య, రామస్వామి తదితర విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పేటను ఆరోగ్య జిల్లాగా మార్చుదాం

- **జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక**



**నారాయణపేట ప్రతినిధి మే 25 (ప్రజా జ్యోతి)**జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూలించి, సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా మార్చేందుకు మనమంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని పోలేపల్లి ఫంక్షన్ హాల్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో బాల్య వివాహాలు మన నారాయణ పేట జిల్లాలోనే ఎక్కువగా ఉన్నాయని, వాటిని నిర్మూలించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. గ్రామా ల్లో అంగన్ వాడీ టీచర్ల పాత్ర కీలకమన్నారు. అంతకు ముందు అంగన్ వాడీ టీచర్ల పౌష్టికాహార ఫ్లకార్డుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అలాగే స్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో కూడిన పోషకాహార పదార్థాల తయారీ ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చింది. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్,మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పుర వైస్ చైర్మన్ మంజుల, కమిషనర్ శంకర్, కౌన్సిలర్లు అరుణ, సత్యమ్మ మెప్మా అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

- **ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**గండీడ్ (ప్రజా జ్యోతి): మే 25** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ప్రధాన శక్తి అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గండీడ్ మండలంలోని వెన్నచేడ్ గ్రామంలో సాయిరాం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గండీడ్ మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన గంగుల అనంత లక్ష్మారెడ్డి ను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన భారీ విజయానికి కార్యకర్తల సమిష్టి కృషే కారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి గండీడ్ మండలం నుంచి అత్యధిక మెజార్టీ రావడం తనపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కంటే పరిగి నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా కొందుర్గు-పరిగి-లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణ కోసం రూ.587 కోట్ల నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తయితే నియోజకవర్గంలోని దాదాపు 600 చెరువులు నిండే అవకాశం ఉండి, రైతులకు సాగునీటి సమస్య చాలా వరకు పరిష్కారమవుతుందని చెప్పారు. రైతులు సంవత్సరానికి ఎక్కువ పంటలు పండించుకునే పరిస్థితులు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయని, ప్రతి వర్గం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం రాకాసుల బండ తాండలో రూ.1.40 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నరసింహారావు, లక్ష్మీనారాయణ, ఆశన్న, శంకరయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

